
www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:45, బుధవారం, 06.12. 2023




## పదేండ్ల చెర నుంచి

## ఇగ స్వేచ్ఛ... ఆత్మాభిమానానికి కొత్త ఊపిరి.



### తెలంగాణ నూతన ముఖ్యమంత్రి **శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి** గారికి అభినందనలు.

పోరాటాల గడ్డ, బలిదానాల పుణ్య భూమి తెలంగాణ ఏర్పడి పదేండ్లయినా, తెలంగాణ తల్లి దొరల గడీలల్ల బందీ అయ్యింది ఆత్మాభిమానం కోల్పోయింది. పదేండ్ల తర్వాత, ఇన్నాళ్ళకు కాంగ్రెస్ పార్టీ అఖండ విజయంతో సోనియమ్మ ఆశీస్సులతో తెలంగాణ తల్లి ఇప్పుడు చిరునవ్వులు చిందిస్తోంది.

యువనేత, పార్టీకి ప్రాణ ప్రతిష్ట చేసిన నాయకుడు **శ్రీ రేవంత్ రెడ్డి గారి** నాయకత్వంలో స్వేచ్ఛ, ఆత్మాభిమానం గల్ల తెలంగాణ కానుంది. అభివృద్ధికి ఆత్మాభిమానం తోడు అయ్యింది, ఇగ సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని ఆశిద్దాం.



**Boosam Jagan Mohan Reddy**
Managing Director
**ARROW ADVERTISING INDIA PVT. LTD.**

ARROW ADVERTISING

arrowadvt.com

www.vishalabh   .com
epaper:vishalabh   .com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:45, బుధవారం, 06.12. 202

**రాజకీయ ప్రస్థానం**

- 2007 జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్, బీజేపీ వంటి పార్టీలను మట్టికరిపించి ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలోని మిడ్జిల్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి తొలి విజయంతోనే అందరి చూపునూ తన వైపు తిప్పుకున్నారు.
- ఆ తరువాత వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచారు. నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరమని ఆహ్వానించినా.....రేవంత్ రెడ్డి సున్నితంగా ఆహ్వానాన్ని తిరస్కరించి చంద్రబాబు నాయకత్వంలో టీడీపీలో చేరారు.
- 2009లో కొడంగల్ నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగి కాంగ్రెస్ సీనియర్ నేత రావులపల్లి గుర్నాథ్ రెడ్డి పై విజయం సాధించారు.
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్ రెడ్డి, 2017 వరకు టీడీపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా కొనసాగి సభలో అధికార పక్షానికి ముచ్చెమటలు పట్టించారు.
- 2017 అక్టోబర్ నెలలో టీడీపీకి రాజీనామ చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ లో చేరిన అనంతరం మూడేళ్ల పాటు ప్రజా సమస్య లే అజెండాగా ముందుకు సాగారు.
- రేవంత్ ప్రతిభను, జనంలో ఆయనకు ఉన్న ఆదరణను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం... ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించింది.
- 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన......ఆ తరువాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి నుంచి ఎంపిగా ఎన్నికయ్యారు.
- జూన్ 26,2021 న కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమించింది. 2021 జూలై 7న నాటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్యం ఠాకూర్ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ ప్రమాణ స్వీకారం చేశారు.
- కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేవంత్ రెడ్డికి దక్కిందని కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో ఉన్న అధిష్ఠానం సహకారంతో నేతలందరినీ ఒకతాటిపైకి తెచ్చారు.
- ఇక తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అందరినీ కలుపుకుని ప్రచారం చేశారు. ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస 64 స్థానాలను దక్కించుకొని విజయపతాక ఎగరవేసింది.



కాంగ్రెస్ పార్టీలో చేరిన అతి తక్కువ కాలంలోనే కోట్ల మంది ప్రజాదరణ పొంది అగ్ర స్థాయికి ఎదిగారు. ముళ్లబాట నుంచి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే స్థాయికి ఎలా ఎదిగారో ఓసారి చూద్దాం.. అనుముల నర్సింహారెడ్డి,రామ చంద్రమ్మ దంపతులకు నవంబర్ 8,1969 న అనుముల రేవంత్ రెడ్డి జన్మించారు. రేవంత్ రెడ్డి స్వస్థలం కొండ రెడ్డి పల్లి గ్రామం, వంగురు మండలం,నాగర్ కర్నూల్ జిల్లా.రేవంత్ రెడ్డి ఏవీ కాలేజ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నాడు. ఆయనకు భార్య గీతా రెడ్డి, కుమార్తె నైమిష రెడ్డి ఉన్నారు.

# రేవంత్ అనే నేను..

## తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఎంపిక

- డిసెంబరు 7న ఎల్బీ స్టేడియంలో ప్రమాణం స్వీకారం
- అదేరోజు కొందరు మంత్రులు కూడా ప్రమాణం చేసే అవకాశం
- ఢిల్లీలో రేవంత్ పేరును అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్
- ఎమ్మెల్యేలు పూర్తి మద్దతుతో సీఎల్పీ లీడర్ గా ఎంపిక
- సీనియర్లకు న్యాయం చేస్తామని అధిష్ఠానం ప్రకటన
- ప్రమాణ స్వీకారోత్సవానికి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు
- ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కొత్త సీఎం అభ్యర్థి ప్రకటనపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ కొత్త సీఎంగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. టీపీసీసీగా ఉన్న రేవంత్ రెడ్డిని సీఎల్పీ నేతగా ఎంపిక చేసినట్టు అధిష్ఠాన నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్ ఢిల్లీలో ప్రకటించారు. డిసెంబరు 7న ఎల్బీ స్టేడియంలో ఆయన ప్రమాణం స్వీకారం చేస్తారని తెలిపింది. అయితే.. రేవంత్ రెడ్డితో పాటు మరికొందరు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు తెలుస్తోంది. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ లభించింది. ప్రభుత్వ ఏర్పాటుకు 60 సీట్లు కావాల్సి ఉండగా.. కాంగ్రెస్‌కు ప్రజలు 64 సీట్లు కట్టబెట్టారు. బీఆర్ఎస్‌కు 39 సీట్లు, బీజేపీకి 8, ఎమ్ఐఎమ్‌కు 7, సీపీఐకి 1 స్థానాల్లో అవకాశం ఇచ్చారు.

**ధన్యవాదాలు చెప్తూ.. రేవంత్ ట్వీట్**

తెలంగాణ సీఎంగా ప్రకటించిన తర్వాత రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. తనను సీఎల్పీ నాయకుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు చెప్తూ.. రేవంత్ ట్వీట్ చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, మాణికా రావు థాక్రేకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు రేవంత్ రెడ్డి.

**ఎమ్మెల్యేల పూర్తి మద్దతు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి అధిక్య ప్రదర్శించిన కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎం అభ్యర్థి ఎవరన్న విషయంపై అధిష్ఠానం ఫలితాలు వెలువడిన నాటి నుంచి కసరత్తు చేస్తోంది. సోమవారం సీఎల్పీ మీటింగ్ జరగ్గా.. సీఎల్పీ నేత ఎంపిక విషయం పూర్తిగా అధిష్ఠానానికే అప్పగిస్తూ ఏకవాక్య తీర్మానం చేసి.. ఏఐసీసీకి పపించిన విషయం తెలిసిందే. తర్వాత ఎమ్మెల్యేలతో పర్సనల్‌గా డీకే శివకుమార్ మాట్లాడి వాళ్ల అభిప్రాయాలు తెలుసుకుని.. వాటి ఆధారంగా తయారు చేసిన నివేదికను కూడా అధిష్ఠానానికి పంపించారు. ఆ తర్వాత.. పరిశీలకులు కూడా ఢిల్లీకి వెళ్లి అగ్రనేతలతో భేటీ అయ్యారు. సీఎంగా రేవంత్ రెడ్డిపై ఇటు ఎమ్మెల్యేలు పూర్తి మద్దతు తెలపగా.. అటు అధిష్ఠానం కూడా మొగ్గు చూపింది. ఢిల్లీ వేదికగా టీ కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో సీఎంగా రేవంత్ రెడ్డి పేరును ప్రకటించి ఉత్కంఠకు తెరదించారు.

**రోజంతా చర్చలు**

మంగళవారం ఉదయం నుంచి కర్ణాటక డిప్యూటీ సీఎం, తెలంగాణ పరిశీలకుడు డీకే శివ కుమార్‌తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. డీకే సోదరుడి నివాసంలో ఆయన్ను కలిశారు. సీఎం రేసులో ఉత్తమ్ కూడా ఉండగా.. డీకేతో భేటీ అయ్యారు. మరోవైపు.. ఖర్గే నివాసంలో రాహుల్, కేసీ వేణుగోపాల్,

..మిగతా 2 లో

## రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎంపికవ్వడంపై హర్షం

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ధీమా



2 లో



# ఎల్బీ స్టేడియంలో రేవంత్ ప్రమాణం

- ఎల్బీ స్టేడియంలో రేవంత్ ప్రమాణం
- తొలుత రాజ్ భవన్ లో ఏర్పాట్లు
- రేవంత్ పట్టుబట్టడంతో వేదిక మార్పు

తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. అయితే, ప్రమాణస్వీకారోత్సవానికి తొలుత రాజ్‌భవన్‌లో అధికారులు ఏర్పాట్లు చేసినప్పటికీ.. ఎల్బీ స్టేడియంలో రేవంత్ ప్రమాణం చేస్తారని కాంగ్రెస్ వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు అధిష్ఠానం పిలుపు మేరకు రేవంత్‌రెడ్డి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయల్దేరి

..మిగతా 2 లో



## 20 ఏళ్ల అనుబంధం

# ముగిసిన వేళ

తుగ్లక్ రోడ్ నివాసాన్ని ఖాళీ చేయనున్న కేసీఆర్

అధికారిక నివాసాలను ఖాళీ చేయనున్న బీఆర్ఎస్ నేతలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 64 సీట్లు గెలిచి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో రానుండటంతో కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారిక భవనాలు ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే పలువురు మంత్రులు, ఓడిన ఎమ్మెల్యేలు ప్రభుత్వ అధికారిక భవనాలు ఖాళీ చేస్తున్నారు. క్యాంపు కార్యాలయాల్లోని తమ సామగ్రిని షిఫ్ట్ చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో తుగ్లక్ రోడ్‌లో ఉన్న అధికార నివాసంతో మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు 20 ఏళ్ల అనుబంధం తెగిపోయింది. ఆయన 2004లో బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) తరపున కరీంనగర్ నుంచి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన కేసీఆర్.. మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కేంద్ర మంత్రి హోదాలో ఆయనకు తుగ్లక్ రోడ్‌లోని టైప్ 8 క్వార్టర్‌ను ప్రభుత్వం కేటాయించింది.

కేసీఆర్ 2006లో తన కేంద్రమంత్రి పదవికి, ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో వచ్చిన ఉపఎన్నికలో మళ్లీ ఎంపీగా విజయం సాధించి అదే నివాసాన్ని ఎంచుకున్నారు. 2009లో మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఎన్నికై అదే క్వార్టర్స్లో ఉన్నారు. 2014 తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గెలిచి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రులకు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో అధికారిక నివాసాలు కేటాయిస్తుంది. ఇందులో భాగంగా అదే నివాసాన్ని కేసీఆర్‌కు కేటాయించింది. అదే సమయంలో నిజామాబాద్ ఎంపీగా గెలుపొందిన కేసీఆర్ కుమార్తె కవిత అదే ఇంటిని తన అధికారిక నివాసంగా ఎంచుకోవడంతో అలా ఆ నివాసం ముఖ్యమంత్రికి, ఎంపీ కవితకు అధికారిక నివాసంగా మారింది. 2018లో కేసీఆర్ రెండో దఫా ముఖ్యమంత్రి అయ్యాక అక్కడే ఉన్నారు. తాజాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో సీఎం పదవికి కేసీఆర్ రాజీనామా చేశారు. కవిత కూడా ప్రస్తుతం ఎంపీ పదవిలో లేరు. ఈ క్రమంలో ఢిల్లీలోని ప్రభుత్వ నివాసాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇంటిని ఖాళీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా రెండు మూడు రోజులు సమయం కావాలని కేంద్ర ప్రభుత్వ అధికారులకు బీఆర్ఎస్ వర్గాలు నివేదించినట్లు తెలిసింది.

## కొండారెడ్డిపల్లి కాదు..

# ఇక మాది సీఎం ఊరు

- రేవంత్‌సీఎం ప్రకటనతో గ్రామంలో సంబరాలు
- కొడంగల్ అంతటా పండుగ వాతావరణం
- పాలమూరు నుంచి రెండో ముఖ్యమంత్రి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ హైకమాండ్‌ప్రకటించిన తర్వాత.. కాంగ్రెస్ శ్రేణుల్లోని ఆయన అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. హైదరాబాద్‌లోని రేవంత్ ఇంటి వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో తెలంగాణ కొత్త సీఎం ఇంటి వద్ద భారీగా మోహరించిన పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. అదే సమయంలో రేవంత్ స్వస్థలంలో పండుగ వాతావరణం నెలకొంది. రేవంత్‌రెడ్డి పుట్టింది ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి

..మిగతా 2 లో

# ఎవరు సీఎం అయినా ఓకే

- హైకమాండ్ ఆదేశాలు పాటిస్తా
- ప్రభుత్వ వ్యతిరేకత వల్లే గెలిచాం
- గ్రేటర్ లో ఓటింగ్‌సరళిపై సమీక్షించుకుంటాం
- కాంగ్రెస్‌నేత, హుజూర్‌నగర్‌ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తన అభిప్రాయం కూడా కాంగ్రెస్ హైకమాండ్‌కు చెప్పానని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సీఎం అయ్యేందుకు నాకు అన్ని అర్హతలు ఉన్నాయని, మొదటి నుంచి తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థి ఎంపికపై హైకమాండ్ అన్ని ఆలోచనలు చేస్తుందని, నలుగురు.. ఐదుగురు రేసులో ఉండటం తప్పుకాదని ఉత్తమ్



..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily


## రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన
# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత, నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆకాంక్షను నేరవేర్చడం ఒక్క ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందన్నారు. సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు ఇచ్చిన జన్మదిన కానుక కాంగ్రెస్ విజయం అన్నారు. తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావడానికి సర్వ శక్తులు ఒడ్డిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితర నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ పోరాట గడ్డపై కాంగ్రెస్ పార్టీ కొత్త శకాన్ని ప్రారంభించబోతోందని వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి పీసీసీ ప్రెసిడెంట్‌గా ఎంతో కృషి చేసిన రేవంత్‌రెడ్డి సీఎం గా ఎంపికవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. పదేండ్ల రాష్ట్రంలో గత పాలకులు సంక్షేమాన్ని మరిచి ప్రజలకు అన్యాయం చేశారని వెంకట్‌రెడ్డి విమర్శించారు. ఆ విషయాలన్నీ తెలంగాణ ప్రజలు గుర్తుంచుకున్నారన్నారు. అందుకే చరిత్రాత్మక తీర్పునిచ్చి, కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారన్నారు. ‘ కాంగ్రెస్ పార్టీలో సీఎం క్యాండిడేటే లేరని ప్రత్యర్థి పార్టీలు విమర్శలు చేశాయి. కానీ, కాంగ్రెస్ పార్టీలో నాటి నుంచి నేటి వరకూ బూత్ లెవల్‌నుంచి జాతీయ స్థాయి వరకూ ప్రజాస్వామిక విధానాలే అమలవుతాయన్నది వాస్తవం. అందుకు ఉమ్మడి కార్యచరణ, ఉమ్మడి నిర్ణయాలే పార్టీకి బలం. ఇదే సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సీఎంను ఎన్నుకుని, హైకమాండ్‌కు తీర్మానం పంపారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యానికి, పార్టీలో ప్రతి నాయకుని ఉమ్మడి నిర్ణయానికి ఇచ్చే ప్రధాన్యానికి ఇది సంకేతం. ఈ ప్రజాస్వామ్యమే ఉత్తమ ప్రజా పాలనకు దోహద పడుతుంది. సోదరుడు రేవంత్ రెడ్డి సారథ్యంలో పాలకవర్గం ప్రజల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలంగాణలో ప్రజాస్వామిక, ప్రజా అనుకూల ప్రభుత్వ పాలన రాబోతోంది. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంలో పార్టీ కట్టుబడి ఉంటుంది.’ అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు భరోసా ఇచ్చారు.

# రేవంత్ అనే నేను..



మొదటి పేజీ తరువాయి
డీకే శివకుమార్ సమావేశమై చర్చించారు. రేవంత్ రెడ్డిని సీఎంగా ప్రకటించటంతో పాటు ఆయనను ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే.. మిగతా సీనియర్లు నేతలు చేస్తున్న డిమాండ్లపై చర్చించి.. ఓ నిర్ణయానికి వచ్చారు. అగ్రనేతల భేటీ అనంతరం.. తెలంగాణ రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును ఫైనల్ చేశారు. ఈ నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు.

**దిల్లీకి రేవంత్ రెడ్డి**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిల్లీ బయల్దేరి వెళ్లారు. గురువారం రాజ్ భవన్ లో జరిగే ప్రమాణ స్వీకారానికి సోనియా, రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి పేరు ప్రకటించడంతో ఆయన నివాసం వద్ద భద్రత పెంచారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నెల 7న ఎల్బీ స్టేడియంలో సీఎం ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది. ప్రమాణ స్వీకారానికి సంబంధించి అధికారులతో సీఎస్ సమీక్షించారు.

**క్యాబినేట్ కూర్పుపై చర్చ**

సీఎం అభ్యర్థిగా రేవంత్ ను ప్రకటించిన వెంటన మంత్రి వర్గం నిర్మాణం పనిలో పడ్డారు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు. కేబినెట్ లో ఎవరిని తీసుకోవాలి.. పదవుల కేటాయింపుపై రేవంత్ రెడ్డి తో చర్చిస్తున్నారు. చర్చల అనంతరం డిసెంబర్ 7న జరిగే ప్రమాణ స్వీకారం లోపు కేబినెట్ ను ప్రకటించే అవకాశం ఉంది. దీంతో మంత్రి పదవి ఆశిస్తున్న నేతలు ఢిల్లీ హైకమాండ్ దగ్గర లాబీయింగ్ పనిలో పడ్డారు. కాగా, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క లాంటి సీనియర్ నేతలకు సంబంధించి ఓ క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది.

ప్రమాణ స్వీకారోత్సవానికి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు మరోవైపు డిసెంబర్ 7న సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఏర్పాట్లలో కాంగ్రెస్ శ్రేణులు బిజీబిజీగా గడుపుతున్నాయి. ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రమాణ స్వీకారోత్సవానికి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు సోనియాగాంధీ, మల్లికార్జున్ మరోఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ తదితర నేతలు హాజరు కానున్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఢిల్లీ పెద్దలను ఆహ్వానించేందుకు రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. కాంగ్రెస్ పెద్దలను ప్రత్యేకంగా వారిని కలిసి ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. అనంతరం రేపు ఉదయం పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసి, మధ్యాహ్నం తెలంగాణ రానున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఆనవాయితీని తిరగరాసిన రేవంత్**

తెలంగాణ ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడి పదవిని చాలా మంది సీనియర్లు చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని నడిపించడంలో..పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో అందరూ విఫలమయ్యారు. ఎవరికి సాధ్యం కాని మరో రికార్డును రేవంత్ రెడ్డి సొంతం చేసుకున్నారు. టీపీసీసీ చీఫ్ లు ఇప్పటి వరకు సీఎం కాలేదు. కాని తొలిసారి రేవంత్ రెడ్డి పదవికి అర్హత పొందడమే కాకుండా మరో 48గంటల్లో సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# ఎవరు సీఎం అయినా ఓకే

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా అన్నారు. హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, పార్టీ అంతర్గత విషయాలు బయటకు చెప్పలేనని ఉత్తమ్ తెలిపారు. బీఆర్ఎస్ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత వల్లే కాంగ్రెస్‌పార్టీ గెలిచిందన్నారు. గ్రేటర్‌పరిధిలో కాంగ్రెస్‌పార్టీకి తక్కువ సీట్లు రావడానికి గల కారణాలను సమీక్షించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కాంగ్రెస్ ముఖ్యనేతలతో మంగళవారం కీలక సమావేశం జరిగింది. ఈ భేటీలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క పాల్గొన్నారు. అనంతరం భట్టి, ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తెలంగాణ శాసనసభాపక్ష నేతగా పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు.

**ఎంపీ పదవికి రాజీనామా?**

అయితే నల్గొండ ఎంపీగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్ నగర్ ఎమ్మెల్యేగా గెలిచిన ఉత్తమ్ తన ఎంపీ పదవికి రాజీనామా చేయనున్నారు. ఉత్తమ్ తో పాటు పార్లమెంట్ మెంబర్లుగా ఉన్న రేవంత్, కోమటిరెడ్డి కూడా తమ పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అయితే రేవంత్, కోమటిరెడ్డి ఎప్పుడు చేస్తారో మాత్రం తెలియాల్సి ఉంది.

# మంత్రి పదవి రేసులో ఉన్నా

- **అధిష్ఠానం దృష్టిలో ఉన్నా**
- **ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తనకు మంత్రి పదవి అనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం నాడు తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... "రేవంత్‌రెడ్డిని సీఎల్పీ నేతగా ఎన్నిక చేయడానికి గెలిచిన ఎమ్మెల్యేలు ఏక వాక్య తీర్మానం చేశాం. అధిష్టానం అన్నిటిని పరిగణలోకి తీసుకున్న తర్వాతనే రేవంత్‌రెడ్డిని సీఎల్పీ నేతగా ప్రకటించింది. రేవంత్‌రెడ్డి సీఎల్పీ నేతగా ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చాడు. పార్టీలో సీనియర్ నేతలు సీఎంగా కావాలని కోరుకునే స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీలో ఉంటుంది. అధిష్టానం ఆదేశాల మేరకే ఎవరైనా నడుచుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో జడ్పీ చైర్ పర్సన్‌ని బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్‌లో డిసైడ్ చేస్తుంది. అలాగే మా కాంగ్రెస్ పార్టీ నేషనల్ పార్టీ కాబట్టి ఢిల్లీలో నిర్ణయాలు జరుగుతాయి. ప్రజల ఆకాంక్ష మెరుకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఉంటుంది" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.



# 'మిచౌంగ్' తుఫాన్ ఎఫెక్ట్ తో రైళ్లు రద్దు

- **313 రైళ్ల రద్దుతో పాటు కొన్ని దారి మళ్లింపు**
- **వివరాలు వెల్లడించిన దక్షిణ మధ్య రైల్వే**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :** 'మిచౌంగ్' తుఫాన్ ఎఫెక్ట్ తో చెన్నై వైపు వెళ్లే పలు రైళ్లుపాటు ఆయా మార్గాల్లో రద్దు చేసినట్లు సౌత్‌సెంట్రల్‌జోన్ సీపీఆర్వో సీహెచ్ .రాకేశ్‌తెలిపారు . ఈ నెల 2న 7 , 3న 65 4న 79 , 5న (మంగళవారం ) 60 , బుధవారం 34 , గురువారం 13 , శుక్రవారం 1 ట్రైన్ ను రద్దు చేసినట్టు తెలిపారు . మొత్తంగా ఈ నెల నాల్గవ తేదీ నుంచి 8 వ తేదీ వరకు మొత్తం 313 రైళ్లను వివిధ మార్గాలు రైళ్ల రాకపోకలను రద్దు చేసినట్టు పేర్కొన్నారు. సూళ్లూరుపేట నెల్లూరు , నెల్లూరు సూళ్లూరుపేట ,చెన్నై సెంట్రల్ తిరుపతి , చెన్నై సెంట్రల్ ముంబై ఎల్ టి టి , చెన్నై సెంట్రల్ బిట్రగుంట , తిరుపతి చెన్నై సెంట్రల్ , తిరుచాచిరపల్లి హౌరా , కోయింబత్తూర్ బరౌనీ ట్రైన్లు పూర్తిగా రద్దు అయ్యాయి . ఇక పాక్షికంగా రద్దైన ట్రైన్లు ముంబై సి ఎస్ ఎం టి చెన్నై సెంట్రల్ , చెన్నై సెంట్రల్ ముంబై సి ఎస్ ఎం టి , ముంబై ఎల్ టి టి చెన్నై సెంట్రల్ చెన్నై సెంట్రల్ ముంబై ఎల్ టి టి ట్రైన్లు వున్నాయి . వీటితో మరికొన్ని రైళ్లను గత మూడు రోజులనుండి పలు రైళ్లను మరో మార్గాల నుండి దారి మళ్లించారు .

# ఎల్బీ స్టేడియంలో రేవంత్ ప్రమాణం

మొదటి పేజీ తరువాయి
వెళ్లారు. ఆయన వెంట షబ్బీర్ అలీ, సుదర్శన్‌రెడ్డి, బలరాంనాయక్ ఉన్నారు. దిల్లీ చేరుకున్న రేవంత్‌కు తెలంగాణ భవన్ అధికారులు స్వాగతం పలకనున్నారు. ఇప్పటికే ప్రొటోకాల్ బృందం దిల్లీ విమానాశ్రయానికి చేరుకుంది. అధికారిక వాహనాలతో కాన్వాయ్‌ను ఏర్పాటు చేశారు.

**ఉన్నతాధికారులతో సీఎస్ సమావేశం**

రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారానికి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. డీజీపీ రవి గుప్తా, సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ఇంటెలిజెన్స్ ఏడీజీ అనిల్‌కుమార్, హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్య తదితరులు పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియంలో గురువారం జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రమాణ స్వీకారానికి వచ్చే వారికి తగిన బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను వేదిక వద్ద ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు

# తెలంగాణ హోమ్ మినిస్టర్ గా సీతక్క?

**సీనియర్లకు మంత్రి పదవులపై సోషల్‌మీడియాలో చర్చ**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బంపర్ మెజార్టీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. ఈ క్రమంలోనే గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. తమ సీఎల్పీ నేతగా రేవంత్ రెడ్డిని ఎన్నుకున్నట్లు కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. అలాగే మంగళవారం సాయంత్రం తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే సీఎం రేసులో ఉన్న ఉత్తమ్, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబులకు కీలక పదవులు ఇవ్వనున్నట్లు సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది.

ఈ క్రమంలోనే మాస్ ఫాలోయింగ్ ఉన్న ములుగు ఎమ్మెల్యే సీతక్కకు డిప్యూటీ సీఎం.. లేదా.. తెలంగాణ హోంమంత్రి ఇచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియాలో చర్చ జోరందుకుంది. మొదటి నుంచి రేవంత్ రెడ్డి అక్కగా భావించిన ఆమెకు కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పదవి దక్కే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు కూడా అంచనా వేస్తున్నారు. ఈ నెల 7 తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మరీ అందరూ ఊహించినట్టే.. సీతక్కకు క్యాబినెట్‌లో పదవి దక్కుతుందా లేదా.. తెలియాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే.

# 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్' తో చేయూత

- **ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నకు కేంద్ర వైద్యశాఖ సమాధానం**
- **కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల వద్ద వీక్లీ హెల్త్ మీల్స్**
- **రాష్ట్రాలకు కేంద్రం మద్దతు ఇస్తోందని వెల్లడి**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** రాజ్యసభలో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర వైద్యశాఖ సమాధానం ఇచ్చింది. నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా తెలంగాణకు కేంద్రం అందించిన చేయూతకు ఆ శాఖ తరఫున రాతపూర్వక సమాధానం లభించింది. నేషనల్ హెల్త్ మిషన్ కింద ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పేరుతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతు ఇస్తున్నట్టుగా స్పష్టం చేశారు. ఈ పథకం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు నేషనల్ అంబులెన్స్ సర్వీసులు, మొబైల్ మెడికల్ సర్వీసులు, ఆశ వర్కర్స్, పీఎం నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం, హోమ్ బేస్డ్ న్యూ బార్న్ కేర్, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం, రాష్ట్రీయ కిశోర్ స్వస్థ కార్యక్రమం, అనీమియా ముక్త్ భారత్ స్ట్రాటజీ వంటి సేవలను అందిస్తున్నట్లు స్పష్టంచేశారు. రాష్ట్రాలకు కావాల్సిన వసతుల కల్పన నీతి ఆయోగ్ సూచనల మేరకు జరుగుతున్నట్లు స్పష్టంచేశారు. ఇదిలా ఉండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల్లో మంత్లీ హెల్త్ మీల్స్ అనే కార్యక్రమాన్ని ఆజాద్ ఇక అమృత మహోత్సవంలో భాగంగా గతేడాది నుంచి అమలు చేస్తున్నట్లు ఆ శాఖ సమాధానం చెప్పింది. కాగా ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ లో వీక్లీ హెల్త్ మీల్స్ కూడా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల వద్ద, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల వద్ద వీక్లీ హెల్త్ మీల్స్ ఏర్పాటు చేసినట్లు స్పష్టంచేశారు.

## కొండారెడ్డిపల్లి కాదు..
# ఇక మాది సీఎం ఊరు

మొదటి పేజీ తరువాయి
పల్లి గ్రామంలో. ఇవాళ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును ప్రకటించాక ఆ ఊరి ప్రజలు సంబురాలు చేసుకుంటున్నారు. పటేలా.. అంటూ రేవంత్‌ను ఆప్యాయంగా పిలిచే కొందరు మీడియాతో తమ సంతోషం పంచుకున్నారు.

"మా రేవంత్ పటేల్ సీఎం అయ్యాడు. ఢిల్లీకి రాజు అయినా.. తల్లికి కొడుకే. రేవంత్ అప్పటికీ.. ఇప్పటికీ మా మంచి పటేల్. ఎప్పుడు ఊరికి వచ్చినా ఆప్యాయంగా పలకరిస్తారు. ఇకపై మా ఊరు కొండారెడ్డిపల్లి కాదు.. సీఎం ఊరు" అని గ్రామస్తులు స్వీట్లు పంచుకుంటూ, రంగులు చల్లుకుంటూ కనిపించారు.

**పాలమూరు నుంచి రెండో సీఎం!**

గతంలో హైదరాబాద్ స్టేట్‌కు కల్వకుర్తి నుంచి బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా పని చేశారు. దశాబ్దాల తర్వాత ఇప్పుడు పాలమూరు ప్రాంతంలో పుట్టిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు.



# రేవంత్‌రెడ్డి నివాసం వద్ద భద్రత పెంపు

**ఇంటి చుట్టు పక్కలా బారికేడ్ల ఏర్పాటు**
**15 మంది కానిస్టేబుల్స్‌మోహరింపు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** కాంగ్రెస్ తెలంగాణ శాసనసభా పక్ష నాయకుడిగా ఎంపికైన రేవంత్ రెడ్డి సీఎం గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌జూబ్లీహిల్స్‌సీబీఐ కాలనీలోని ఆయన నివాసం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రొటోకాల్‌ప్రకారం.. రేవంత్ రెడ్డి ఇంటి వద్ద పూర్తి స్థాయి సెక్యూరిటీని కల్పించనున్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ గవర్నమెంట్ ఆశలకు గండి కొడుతూ కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కాబోయే సీఎం రేవంత్‌రెడ్డి అంటూ ప్రచారం జరుగుతోంది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జనరల్‌సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌ప్రకటనతో అదే నిజమైంది. కాంగ్రెస్‌హైకమాండ్‌రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్‌శాసనసభా పక్ష నాయకుడిగా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో అలర్ట్‌అయిన పోలీసు ఉన్నతాధికారులు రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద భద్రతను పెంచారు. పదిహేను మంది కానిస్టేబుళ్లను ఆయన నివాసం వద్ద మోహరించారు. బారికేడ్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఉన్న నేపథ్యంలో ఆయన ఇంటి వద్ద మంగళవారం పెద్దగా హడావిడి కనిపించలేదు. అయితే, రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌చేరుకున్న తరువాత భారీ సంఖ్యలో కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు ఆయన ఇంటి వద్దకు చేరుకోవటం ఖాయమని చెబుతున్న పోలీసు ఉన్నతాధికారులు దానిని దృష్టిలో పెట్టుకునే సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గాంధీభవన్‌లో కూడా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తామని తెలిపారు.



# 'మిగ్ జాం' బాధితులను ఆదుకోండి

- **కలెక్టర్లకు సీఎస్ ఆదేశం**
- **ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచన**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మిగ్‌జాం తుపాను ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున.. జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. రెండురోజులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. "భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలి. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలి. ఇప్పటికే పూర్తిగా నిండిన చెరువులకు గండ్లు పడకుండా ముందుజాగ్రత చర్యలు తీసుకోవాలి. నీటిపారుదల శాఖ, విపత్తు నిర్వహణ శాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖ లు అప్రమత్తంగా ఉండాలి. ప్రధానంగా వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల వద్ద జాగ్రతలు తీసుకోవాలి. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలి" అని సీఎస్ ఆదేశించారు.



# కాంగ్రెస్ గెలుపు కార్యకర్తల కృషి మరువలేనిది

**మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు**

**చిట్యాల,విశాలభారతి:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపులో కార్యకర్తలు కృషి మరువలేనిదని చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం అత్యధిక మెజారిటీ తో గెలిచిన సందర్భంగా చిట్యాల పట్టణంలో పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య అధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణంలోని అన్ని బూతులు మెజార్టీ రావడంతో బూత్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాగా కష్టపడ్డారని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో మరియు నామినేట్ పోస్ట్ లో తగిన ప్రాధాన్యత ఉంటుందని త్వరలో ఎమ్మెల్యే వీరేశం విజయోత్సవ మీటింగ్ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్య, ఎద్దులపూరి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, జిట్టా చంద్రకాంత్, బోడ స్వామి,ఎస్కే ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, ఎల్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం,బొబ్బలి రామ్ రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి,జంపాల వెంకన్న పాల శివ, చేపూరి సుదర్శన్ ,జిట్ట చిన్నస్వామి, కొసనం అశోక్, దేశపాక రాజేష్, శేపూరి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



# ఫలించని కేసీఆర్ నినాదం

**అసదుద్దీన్‌కు మైనార్టీల షాక్..!**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీ సాధించింది. విజయానికి 60 స్థానాలు అవసరం కాగా సీపీఐ పొత్తు సీటుతో కలిపి 65 స్థానాల్లో విజయ దుందుబి మోగించింది. ఇక, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఫలితాలపై సమీక్షించుకునేందుకు సిద్ధం అవుతున్నాయి. కాగా రెండు పర్యాయాలు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచిన ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్‌కు ఈ సారి మైనార్టీలు షాక్ ఇచ్చారు.

**బీఆర్ఎస్‌కే ఓటేయాలని చెప్పినా..**

ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్, అక్బరుద్దీన్ మొదటి నుంచి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ వస్తున్నారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ వ్యక్తి అని ఈ సారి తాము పోటీ చేయని స్థానాల్లో మామూ (కేసీఆర్)కు మైనార్టీలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. అయితే అనేక సెగ్మెంట్లలో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే భావన కలగడం, ఎంఐఎం బీఆర్ఎస్ కు మద్దతు ప్రకటించడంతో ముస్లిం ఓటర్లు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపారు. విజయాన్ని ప్రభావితం చేసే అనేక స్థానాల్లో కాంగ్రెస్‌కు వారంతా ఓటు వేశారు. కాంగ్రెస్‌కు మైనార్టీలు మొదటి నుంచి బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు.

**ఆ స్లోగన్ పని చేయలేదా..!**

ముస్లిం ఓట్లే లక్ష్యంగా తెలంగాణలో 'గంగా జమునా తెహజీబ్' నినాదాన్ని కేసీఆర్ ఎత్తుకున్నారు. ఈ సారి ఆ స్లోగన్ మ్యాజిక్ పని చేయలేదు. ఈ సారి కేసీఆర్ ప్రకటించిన మైనార్టీ బంధు రివర్స్ కావడం, మైనార్టీ రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం, డబుల్ ఇళ్ల పంపిణీ విషయంలో జాప్యంతో ముస్లిం ఓటర్లు గంపగుత్తగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. అమలు చేస్తున్న పథకాలను సైతం మైనార్టీ నేతలనే అర్హులుగా ప్రకటించడంతో ఆ వర్గంలో అసంతృప్తి ఆకాశాన్ని అంటింది. కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ సైతం ముస్లిం ఓటర్లను ప్రభావితం చేసింది.

**ఆ స్థానాల్లో పెరిగిన ఓట్లు..**

ఇక, నాంపల్లి సెంగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 59,888 ఓట్లు సాధించింది. కేవలం 2,175 ఓట్లతో మహ్మద్ మాజిద్ హుస్సేన్ ఫిరోజ్ ఖాన్‌పై గెలుపొందారు. ఫిరోజ్ ఖాన్ మరింత గ్రౌండ్ వర్క్ చేసి ఉంటే ఈ సారి ఎంఐఎం సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయేది. ముస్లింల ఓట్లు అధికంగా ఉండే బోధన్‌లో కాంగ్రెస్ గెలుపొందగా, నిజామాబాద్ అర్బన్ ఎంఐఎంకు 18 కార్పొరేటర్లు ఉన్నా.. కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ 59,853 ఓట్లు పొందారు. ఆదిలాబాద్‌లో సైతం ముస్లిం జనాభా అధికంగా ఉండగా ఇక్కడ సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డి 46,763 ఓట్లు సాధించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ముస్లింల ఓట్లను తమ వైపునకు తిప్పుకోగలిగింది. మైనార్టీలు ఈ దఫా ఎంఐఎం చీఫ్ అక్బరుద్దీన్ మాటలను లైట్‌గా తీసుకున్నారు. ప్రతి సెగ్మెంట్లో కాంగ్రెస్ పార్టీ వైపే మైనార్టీ ఓట్లు మళ్లాయి.

**ఎంఐఎం స్టాండ్‌పై ఉత్కంఠ..!**

తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎంఐఎం పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ పంచన చేరింది. కేసీఆర్ అన్ని అంశాల్లో ఎంఐఎంకు మద్దతు ఇవ్వడం, వారికి టాప్ ప్రిఫరెన్స్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీకి ఈ సారి కూడా ఓటు వేయొద్దని అసదుద్దీన్ చేసిన రిక్వెస్ట్ పనిచేయలేదు. రేవంత్ రెడ్డిపై ఎంఐఎం చీఫ్, అక్బరుద్దీన్ తీవ్ర స్థాయిలో మండిపడిన అదేం ఎఫెక్ట్ చూపలేకపోయింది. ఈ తాజా పరిణామాలతో ముస్లిం వర్గంలో అసదుద్దీన్ చరిష్మా తగ్గిందనే టాక్ నడుస్తోంది. మరి రానున్న కాలంలో ఎంఐఎం స్టాండ్ ఎలా ఉండబోతుంది.. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ముందుకు సాగుతుందా..? లేదా..? అనేది ఉత్కంఠగా మారింది.

# అస్తిత్వాన్ని కాపాడుకున్నరు

- తెలంగాణ ప్రజలు అణచివేతను సహించరు
- అందుకే బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారు..
- సీపీఐ స్టేట్ సెక్రటరీ, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ ప్రజలు నిర్బందాన్ని ఛేదించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని మగ్ధుమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ అస్తిత్వమే నిర్బంధాలు, అణచివేతలు, నిరంకుశత్వానికి వ్యతిరేకమని, నిజాం నవాబు క్రూరమైన రాచరిక పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ రైతాంగ సాయుధ పోరాటాన్ని చేపట్టి తెలంగాణను విముక్తి చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు అణచివేతను ఏ మాత్రం సహించరనేది ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రుజువైందన్నారు. అనేక మంది మేధావులను అణచివేస్తూ వారిపై నమోదు చేస్తున్న అక్రమ కేసులు, ఉపా చట్టాలకు వ్యతిరేకంగా తన గొంతు వినిపిస్తానని, ప్రగతిశీల శక్తుల తరఫున నిలబడుతానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలుపొందిన తాను , కమ్యూనిస్టు గొంతుకగా, అన్ని కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధిగా ఉంటానన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నిర్బందకాలం ఉన్నప్పటికీ స్వేచ్ఛ ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో స్వేచ్ఛ లేదని విమర్శించారు. బాధను కూడా వ్యక్తం చేయలేని పరిస్థితి, ఊపిరి ఆడనివ్వకుండా నిర్బంధాలతో ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనకు దిగితే ముందస్తు అరెస్టులు జరిగేవని, బంగారు తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన వాగ్ధానాల్లో ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర నినాదంగా మరీనా నిధులు కెసిఆర్ సొంతమయ్యాయని, నియమకాల్లో పిల్లలకు నియామకాలు లేవని, కానీ రాజకీయ నియామకాలుమాత్రం జరిగాయన్నారు. నిర్బంధాలను అంగీకరించబోమని ప్రజా తీర్పు స్పష్టమైందన్నారు. అధికారం శాశ్వితమనుకుని నిర్బాందాలకు పాల్పడితే ప్రజలు సహించబోరనేందుకు ప్రస్తుతం జరిగిన ఎన్నికలే ఒక సంకేతమన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించారని, పదేళ్ల కాలంలో ఏం చేయని సిఎం, ఇప్పుడు మాత్రం ఏం చేస్తారని ప్రజలు ఆలోచించారని అన్నారు.

కాంగ్రెస్, సిపిఐ పొందిక బాగా కలిసొచ్చిందని, కమ్యూనిస్టులు ఎటువైపు ఉంటే, అటు వైపు అధికారం వచ్చే అవకాశం ఉంటుందనేది స్పష్టమైందన్నారు. ఖమ్మం, నల్లగొండ, ఇబ్రంహీంపట్నంలో కమ్యూనిస్టలు ప్రభావం ఉన్నదని, కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలువడంతో వాతావరణం కలిసిరావడంతో అదనపు ఓట్లు వస్తాయన్నారు. కోల్డ్ బెల్టులో కరీంనగర్, చాలా చోట్ల కమ్యూనిస్టు ప్రభావం ఉన్నదని, తమ మద్దతు ఉపయోగపడిందన్నారు. సమాజాన్ని ప్రభావితం చేయడంలో కమ్యూనిస్టు గొప్ప శక్తివంతమైన పాత్రను పోషించలగరన్నారు. తన విజయానికి కృషి చేసిన కాంగ్రెస్, సిపిఐ(ఎం),సిపిఐ ఎం.ఎల్.టిడిపి, టిజెఎస్,వై.ఎస్ ప్రగతిశీల శక్తులకు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

**మంత్రివర్గంలో చేరాలని ప్రతిపాదిస్తే ఆలోచిస్తాం**

**– సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ**

మంత్రివర్గంలో చేరాలని కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదిస్తే ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటామని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. టూరిజం అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం జరిగిన అగ్నిప్రమాదం పైన జ్యూషియల్ విచారణచేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం బయటపడుతుందని భావించి విలువైన దస్త్రాలను తగుబెట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందరినీ కలుపుకుని, విశాలదృక్పథంతో ముందుకెళ్తే, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్ ఇటువంటి వాతావరణం లేదన్నారు. తెలంగాణ తరహా రాజస్థాన్,మధ్యప్రదేశ్ యువతను ప్రొత్సహించలేదని, ఎవరినీ కలుపుకుని పోకుండా ఓంటేద్దు పోకడగా వ్యవహారించిందని విమర్శించారు.

చత్తీస్ ఏడు నియోజకర్గాల్లో కమ్యూనిస్టు పార్టీ ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ అక్కడా సీట్ల కేటాయింపు సక్రమంగా జరగలేదన్నారు. తెలంగాణ మినహా మిగత రాష్ట్రాల్లో కాంగ్రెస్ సంకుతిచ వైఖరిని ప్రదర్శించిందన్నారు. విశాలదృక్పథం లేకపోవడంతోనే అవకాశం ఉన్నప్పటికీ ఓటమి తప్పలేదన్నారు. ఇండియా కూటమి బలపడాలని, దేశంలో బిజెపి ప్రమాదకరమని, వ్యవస్థలను నాశనం చేస్తుందని విమిర్శించారు. రాజ్యాంగానికి బిజెపి తీవ్రవాదంతోనే ప్రమాదకమని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికైనా పొరపాటులును గుర్తించాలని సూచించారు. కేంద్రంలో బిజెపి వ్యతిరేక కూటమి బలపడేందుకు కృషి చేయాలన్నారు. అధికార అహంభావం, కక్ష సాధింపుచర్యలు, అవినీతిలో బిఆర్ ఎస్‌ను ముంచాయని చెప్పారు. ఎపిలో ప్రధాన రాజకీయ పార్టీల్లో స్పష్టమైన వైఖరి రాలేదన్నారు. బిజెపి దయాదాక్షిణ్యం లేని పార్టీ అని అభివర్ణించారు. దేశాన్ని ఒక క్రిమినల్ గ్యాంగ్ పాలిస్తోందని నారాయణ విమర్శించారు.

## ఇండ్లు, స్థలాలు కేటాయించేలా చూడాలి

కూనం నేనిని కోరిన వ్యవసాయ కార్మిక సంఘం

పేదలకు బడుగు బలహీన దళిత వర్గాలకు ఇండ్లు ఇళ్లస్థలాలు కేటాయించేలా కొత్తగూడెం శాసన సభ్యులుగా ఎన్నికైన కూనంనేని సాంబశివరావు కృషి చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల మల్లేష్ యాదవ్ కోరారు . మంగళవారం సిపిఐ కార్యాలయంలో కూనం నేనిని కలిసిన అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల సలాలు, డబుల్ బెడ్ రూమ్ అందించకుండా టిఆర్ఎస్ నాయక అనుచర గణానికి అందించారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు, వ్యవసాయ కూలీలు తీవ్రమైన ఇబ్బందులో ఉన్నారని అన్నారు . కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు అయ్యే విధంగా తమ సహకారం అందించి లక్షలాది వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని కూనంనేనిని కోరినట్టు అయన తెలిపారు .




## మేయర్ జక్కా వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

మేడిపల్లి, విశాల భారతి: పీర్జాదిగుడా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. ఐటి. పురపాలక శాఖ మాజీ మంత్రి. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ కార్పొరేటర్లు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేసీఆర్ మాటలు ప్రజలు నమ్మలేదు

- కాంగ్రెస్ పట్ల ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయం
- ప్రజారంజక పాలన అందిస్తాం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్ ,విశాలభారతి:** తెలంగాణ ప్రజలను తన మాటలతో మళ్ళీ మోసం చేయాలని చూసిన కేసీఆర్ మాటలను ప్రజలు విశ్వసించలేదని,తమ ఓటుతో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం ప్రకటించారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయక ప్రజారంజక పాలన అందిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మంగళవారం పట్టణంలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గా పుణ్యక్షేత్రంలో ఎమ్మెల్యే శంకర్ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత పాలకులు ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసారని, వారి పాపం పండిందని ఒక మంచి ప్రభుత్వం రాబోతుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ అండగా నిలబడ్డారని, భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కొండంత అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహమూద్, ఆగీరి రవికుమార్ గుప్త, సయ్యద్ రియాజ్, ఆంజనేయులు మాస్టర్, బాసునాయక్, బుచ్చిబాబు, జహీరుద్దీన్, రవినాయక్, నరసింహ, వై.బాబు ముదిరాజ్, కిషన్ నాయక్, ఖాజా, జంగయ్య, శేఖర్, శ్రీరాములు, ఖలీద్, రహీం, ఈశ్వర్, శ్రీను, సంధాని, రమేష్, నసీర్, లాలూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసిన కాసాని జ్ఞానేశ్వర్

**షాబాద్, విశాల భారతి:** షాబాద్ మండలంలోని ముదిరాజుల తరఫున ముదిరాజుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో మూడవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ముదిరాజుల సంఘం మండల యువజన అధ్యక్షుడు తెలుగు శ్రీనివాస్, మండల జనరల్ సెక్రెటరీ బంటు జనార్ధన్,తెలుగు రాజశేఖర్, బంగారు శివకుమార్, షాబాద్ మండలం ముదిరాజ్ సంఘం నాయకులు కొమరబండ ఈరమోని రాజు, సుధాకర్,పసుల కుమార్, రుద్రారం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డికి ఆర్మూర్ కాంగ్రెస్ నేత అభినందనలు

**ఆర్మూర్, విశాల భారతి:** సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సొంత మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి పేరును అధిష్టానం మంగళవారం సాయంత్రం ఖరారు చేయడంతో ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.





## ఓయూలో రేవంత్ రెడ్డి సీఎం సందర్భంగా సంబురాలు

**సికింద్రాబాద్, విశాల భారతి:** తెలంగాణ ముఖ్యమంత్రి గా ఏనుముల రేవంత్ రెడ్డి పేరు ప్రత్తిపాదిస్తూ ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ డిల్లీ లో ఏనుము రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడంతో మంగళవారం రాత్రి ఓయూ జేఏసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనికార్సిటీలో బాణ సంచా కాల్చి స్విట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో EWS ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ వ. భీరావు నాయక్, యేసు, బాబు, ప్రభాకర్, సురేందర్ నాయక్, సంతోష్, గోపి, కిరణ్ ఓయూ స్కాలర్స్ మరియు విద్యారలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అనందాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాం

- ఎన్ ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రెడ్డి
- ప్రజా మెప్పుకు ఆరు గ్యారంటీలే కీలకం



**విశాలభారతి, కూకట్ పల్లి:** తెలంగాణ రాష్ట్రం సహకారమైన తర్వాత నీళ్లు నిధులు నియామకాలు అందరికీ అందుతాయని ఆశించినప్పటికీ కేవలం కెసిఆర్ ఆయన కుటుంబానికి మాత్రమే దక్కాయని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఉద్యోగాల విషయంలో యువతను మోసం చేసి,వారి ప్రాణాలకు వెలకట్టిన ఘనత ఆయనకే దక్కిందని మేడ్చల్ జిల్లా ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రెడ్డి ఆరోపించారు. సాధారణ ఎన్నికల్లో వెలబడ్డ ఫలితాలు కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో,ప్రజలకు అన్యాయం జరిగిందో ఓటు హక్కు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పారని, ప్రజల తీర్పు బట్టబయలైందని ఆయన వెల్లడించారు. కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ఓటమి చెందిన, తమ పోరాటం మాత్రం ఆగదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనం మధ్య ఉంటామని వివరణ ఇచ్చారు. స్థానిక కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్పల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన తన పైన జంట నగరాలలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి వేధించారని ఆరోపించారు. కేసులు పెట్టి తమను వేధించిన, వెను తిరగకుండా,కెసిఆర్,అధికార పార్టీ ని నిలదీశామని గుర్తు చేశారు.తాజాగా ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు 6 గ్యారంటీలు చేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతకు,రైతుకు,మహిళలకు, ఎస్సీ ఎస్టీలకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆర్థికంగా ఎదిగేందుకు అండగా నిలుస్తామని వివరించారు.కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, డివిజన్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేందుకు కృషి కావేటి మల్లికార్జున యాదవ్ చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో అరుణ్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్, కావేటి మల్లికార్జున్ యాదవ్ డివిజన్ ప్రెసిడెంట్, రాయిని ఆనంద్ కాంగ్రెస్ సీనియర్ లీడర్, షాహిన్షా మైనార్టీ లీడర్, అరవింద్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ డివిజన్ ప్రెసిడెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డిని కలిసిన ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ ని యోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా హైదరాబాద్ లోని హోటల్ ఎల్లాలో కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## వియన్ జీవితం
# నేటి తరానికి ఆదర్శం




సూర్యాపేట, విశాలభారతి: పేద ప్రజల అభ్యున్నతి కొరకు తమ జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి (వీయన్) నీ ఆదర్శంగా తీసుకోవాల ని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి నేటి యువతరానికి పిలుపునిచ్చారు. మంగళ వారం నాడు సిపిఎం జిల్లా కార్యాలయంలో మల్లు వెంకట నరసింహారెడ్డి 19 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లా డుతూ తెలంగాణ ప్రాంతంలో జమీందారు,జాగిర్ దారులు,దొరలకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటము లో వియన్ కీలక పాత్ర పోషించినారని అన్నారు.పాలకులు,పెట్టుబడి దారులు ఓటును సరుకుగా మారుస్తారని వియన్ అనేక మార్లు చెప్పే వారని,నేడు భౌతికంగా కనిపిస్తుంది అని అన్నారు. నేటి సమాజంలో ఒక ప్రక్క సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఇస్తున్నామని చెపుతూనే, మరోప్రక్క వివిధ పన్నుల పేర పేద మధ్యతరగతి ప్రజలను దోపిడీ చేసేందుకు మార్కెట్ శక్తులకు పాలకులు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76 ఎండ్ల యునా మహిళలపై నిత్యం అణచివేత కు గురవుతూనే ఉన్నారని అన్నారు.వియన్ జీవితాన్ని నేటి యువతి, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కే.యాదగిరి రావు, చెరుకు యాకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గురి గోవిందు,జే నరసింహారావు,పులుసు సత్యం, విరబోయిన రవి, మేకన బోయిన శేఖర్,సైదమ్మ, ఎ ల్గూరి జ్యోతి,ప్రజా సంఘాల నాయకులు యం. రాంబాబు,దేవరకొండ యాదగిరి,పాటల గోపి,చిత్రం బద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్షా ల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **ప్రయాణం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.**
- **అత్యవసర సమయంలో 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలి.**



**రాహుల్ హెగ్డే, ఎస్పీ సూర్యాపేట:**సూర్యాపేట, విశాలభారతి: తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు, రైతులు, వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండి ప్రమాదాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే విజ్ఞప్తి చేసినారు. ఈ మేరుకు సూర్యాపేట జిల్లా పోలీసు అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని అన్నారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి సేవలు అందించాలని సిబ్బందిని అదేశించడం జరిగినది. ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చు అని తెలిపారు.

## సాయిబాబా దేవాలయంలో అనఘష్టమి వ్రతం



**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా కేంద్రం లోనీ సాయి నగర్ లో గల శ్రీ సాయి బాబా మందిరం లో కార్తిక మాసం బహుళ అష్టమి పురస్కరించకుని మంగళ వారం అనఘష్టమి వ్రతమును మందిర అర్చకులు వలివేటి విశ్వేశ్వరశర్మ ,గంగాధర శర్మలు భక్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా వారు భక్తుల నుద్దేశించి మాట్లాడుతూ అఘము అనగా పాపమనీ,అది మూడు విధములుగా పాపమును నశింపచేయునని,బ్రహ్మ,విష్ణు, పరమేశ్వరుల అంశగా దత్తాత్రేయుడు జన్మించి వారికి అనఘుడు.అణిమా, లఘివా, ప్రాప్తి, ప్రాకామ్యము, మహిమా, ఈశ్వితము, వశిత్వము, కామావసాయితా అను ఈ ఎనిమిది యోగ సిద్ధుని అష్టైశ్వర్యములనీ జనుల విశ్వాసము కొరకై దత్తునకు పుత్రులై జన్మించినారని తెలిపారు. ఎవనిని భక్తితో సేవించినచో పాపములు పోవునో, ఎవడీ జగత్తు నంతా పాపరహితము చేయగలడో అతనే అనఘుడు. అనఘత్వమే ప్రాణముగా విష్ణు అంశతో అవతరించిన బ్రహ్మర్షియే దత్తుడు అని అన్నారు. దత్తాత్రేయుడు సర్వమానవాళికి గురువు అని,గురువు అనుగ్రహం వలన ఉన్నత విద్య తో పాటు ఉద్యోగం లో పదోన్నతి, సత్వర వివాహం జరుగునని తెలిపారు.అందుకే ఈ వ్రతాన్ని సాయిబాబా దేవాలయంలో ప్రతి నెల బహుళ అష్టమి రోజున నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్గశిర మాసమున కృష్ణపక్షంలో అష్టమి నాడు అనగ్గ దంపతులను, అష్టపుత్రులను దర్భలో బొమ్మలుగా చేసి పూజించారని పురాణంలో చెప్పబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సవరాలసత్యనారాయణ, గజ్జల మురలీ కృష్ణ,శంకర్ లాల్, తది తరులు పాల్గోన్నారు.




## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ నాగభూషణం

**సూర్యాపేట, విశాలభారతి:** వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం మంగళవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేశారు. రికార్డింగ్ పరిశీలించారు. ప్రజల రక్షణ ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ అశోక్ రెడ్డి,ఎస్సై సాయిరాం,సిబ్బంది ఉన్నారు.



## టిపిసిసి సభ్యుడు
## డాక్టర్.లకావత్ లక్ష్మి నారాయణ నాయక్

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యుడు డాక్టర్.లకావత్ లక్ష్మి నారాయణ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావును దీకొట్టేందుకు ముందుకు వచ్చి తను ధైర్యంగా ఉండి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపి గెలిచిన యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ప్రతీ కాంగ్రెస్ నాయకుడు ,కార్యకర్త ఎటువంటి బెదిరింపులకు లొంగకుండా ధైర్యంగా నిలిచి పోరాటం చేసినందుకే పాలకుర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేశామని. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ప్రతి గడ పగడపకు అందజేస్తామని.రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అందేలా చేస్తామని.కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు,బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ అని.బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేశారని.కానీ కాంగ్రెస్ పార్టీ అలా కాదని. ప్రజలకోసం పనిచేసే ఒకే ఒక పార్టీ అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అనంతరం ఆయా గ్రామ శాఖల అధ్యక్షులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి,బిసిసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,ఎస్టీసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,పాలకుర్తి మహిళా బ్లాక్ అధ్యక్షురాలు తార,మహిళా మండల అధ్యక్షురాలు మాలతి,సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్,నాయకులు ఓడపెల్లి రవీందర్,తోటకూరి పాండు కృష్ణ,ఆవుల సురంజన్ రెడ్డి,శ్రీనివాసా చారి, నరేందర్,తదితర సీనియర్ నాయకులు,ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పోదెం వీరయ్యని ఓడించింది నాయకులే



**భద్రాచలం, విశాల భారతి:** మహా జన సమితి అత్యవసర సమావేశంలోఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకత్వం కావాలని వీరయ్యని ఓడించారని ఆమె ఆరోపించారు గతంలో వీరయ్య చివరి క్షణాల్లో వచ్చి అఖండ విజయంతో గెలిచారని కానీ ఈసారి ఎన్నికల్లో ముందస్తుగానే ఎన్నికల బరిలో నిలుచుండి ప్రజల ఆదరణ అభిమానాలు చెరుకున్న నాయకుల్లో ఒకరిగా పేరు ఉన్న వీరయ్యని కావాలని ఉద్దేశపూర్వకంగా ఓడించారని ఆమె అన్నారు దుమ్ముగూడెం భద్రాచలం పూర్తిగా భిన్నంగా ఓట్ల లెక్కింపు జరిగిందని పేనుకు పెత్తనం ఇస్తే తలంతా కొరికినట్టు కొంతమంది నేతలను నమ్మి వీరయ్య ఓటమి పాలయ్యారని ఆమె అన్నారు ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ అభ్యర్థులు గెలవగా భద్రాచలం ఒక్కటే ఓడిపోవడానికి కారణాలు బహిర్గతం అవుతున్నాయని ఆమె తెలిపారు. నమ్మి నానబెడితే పుచ్చి బుర్రలు అయినట్టు చేతికి పెత్తనం ఇస్తే వీరయ్య ను ఓడిస్తారా అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరయ్య ఓటమి నాయకులు కారణమని ఆమె తెలిపారు అవగాహన లేని వాళ్లకు చోటామోటా కుర్రాళ్లకు ఆటగోగులతనంగా బాధ్యతలు అ ప్పు చెప్పారని ఆమె వివరించారు పొదెం వీరయ్య గెలవకపోయినా ప్రజా సేవకుడని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనిల్ రెడ్డి గెలుపు భువనగిరికి మలుపు

**పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టా మల్లారెడ్డి**

**భువనగిరి, విశాల భారతి:**భువనగిరి కిలా పై కాంగ్రెస్ జండా ఎగరసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి బొమ్మయిపల్లి మరియు టీచర్స్ కలని వాసులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ జిట్టా మల్ల రెడ్డి గారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భారీగా బాణాసంచార్ పేల్చి డీజే తో డ్యాన్స్ చేసారు ఈ సందర్భంగా జిట్టా మల్ల రెడ్డి మాట్లాడు తు భువనగిరి నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు . 38 సంవత్సరాల త ర్వాత భువనగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీని ఆదరించి అనిల్ కుమార్ రెడ్డి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు తొమ్మిదిన్నర సంవత్సరాల నియంత కేసిఆర్ పాలనను తిరస్కరిస్తూ కేసీఆర్ కుటుంబ దోపిడీ ని ఇక భరించలేమని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిర్ణయించాలని ముఖ్యంగా విద్యార్థి యువకులు కేసీఆర్ పాలనలో విసుగిపోయి గొప్ప నిర్ణయం తీసుకున్నారని కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని గద్దెనెక్కి ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేసి ఉద్యోగాల కల్పన చేయకుండా పేపర్ లీకేజీల డ్రామా ఆడి ఎంతోమంది విద్యార్థి నిరుద్యోగుల ఉసురుపోసుకున్న కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడడం శుభపరిణామమని ముఖ్యంగా భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం హర్షనీయమని భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి విజయానికి నిద్రాహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి అనిల్ కుమార్ రెడ్డి గారు కృషి చేస్తారని, చేస్తానన్న పనులు చేయలేదని కేటీఆర్ ను నిలదీసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులపై వలిగొండలో చేసిన వ్యాఖ్యలకు తగిన మూల్యం చెల్లించుకున్నాడని అన్నాడు.

## రేవంత్ రెడ్డి నాయకత్వంలో
## రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం

**కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్**



**శాలిగౌరారం,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలనను అవినీతిని అక్రమాన్ని పారదోలేందుకు గత కొన్ని సంవత్సరాలుగా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పోరాట ఫలితంగానే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టే విధంగా అసెంబ్లీ స్థానాలు గెలుపొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గోపీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వేముల గోపీనాథ్ మంగళవారం మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని తెలంగాణ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించడం హర్శించదగ్గ విషయమని పోరాటం ఫలితంగానే తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని రేవంత్ రెడ్డి నాయకత్వను తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేసుకుని గ్యారెంటీలను ప్రజలు అమలు అయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఉంటుందని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించిన ఏఐసిసి పెద్దలకు వేముల గోపీనాథ్ ప్రత్యేకమైన కృతజ్ఞతలను తెలిపారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలి

- **సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



**సూర్యాపేట, విశాలభారతి:** గత రెండు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా రైతులు భారీగా వరి పంటను నష్టపోయే పరిస్థితి ఉందని, ప్రభుత్వం వెంటనే రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులుమంగళవారం ఒకప్రకటనలో రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరి, పత్తి పంటలు భారీగా తుఫాన్ వల్ల దెబ్బ తిని ప్రమాదం ఉందన్నారు.వెంటనే ప్రభుత్వం, అధికారులు రైతుల్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో రావటానికి మెజార్టీ ఎమ్మెల్యేలతో గెలిచారు కానీ ముఖ్యమంత్రి పదవి కోసం ఢిల్లీ నుంచి గల్లీ దాకా పరుగులు తీస్తున్నారని, సందట్లో సడ మీలాగా తుఫాను రైతుల్ని దెబ్బతీసిందని కొత్త ప్రభుత్వం వెంటనే రైతుల్నిఆదుకోవటానికి ప్రభుత్వం ఏర్పాటు కావాలన్నారు. నష్టపోయిన రైతులకి కనీసం ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలపడంతో వరి,పత్తి సాగుచేసిన రైతులు తలలు పట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## భారీ వర్షా ల నేపథ్యంలో
## అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎంపీపీ యలక బిందు నరేందర్ రెడ్డి**



**మునగాల, విశాల భారతి:**వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న నేపద్యంలో మునగాల మండల పరిధిలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మునగాల యంపీపీ యలక బిందు నరేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. చెరువు కట్టలు, పాత వంతెన్లు, ఇతర ప్రాణా హానీ కల్పించే విద్యుత్ తీగలు, స్తంభాలు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రభావితమయ్యే విద్యుత్తు, రోడ్లు, నాలాలు తదితర రంగాల పరిస్థితుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాలలో నివాసం ఉంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని, భారీ వర్షాలు, వాటితో పాటే వరదలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని ఎంపీపీ కోరారు.




## ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

**మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వర రావు**

**అశ్వాపురం, విశాల భారతి :**మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 18, 19 తేదీలలో మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా పిడమర్తి రవి నాయకత్వంలో జరిగే 'ఛలో ఢిల్లీ ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు హైదరాబాద్, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాదిగ జేఏసీ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రకటించడం జరిగింది. అలాగే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ మాదిగ సంఘాల ఐక్య వేదిక నాయకుల తో పాటు మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కోడారి దీరన్, జిల్లా సీనియర్ నాయకులు సిద్దెల తిరుమల రావు, మిడి దొడ్డి సంపత్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## పిహెచ్ సి లలో
## డాక్టర్లు అందుబాటులో ఉండాలి

- **రైతులకు టార్పాలిన్స్ అందజేయాలి**
- **జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.**




**సూర్యాపేట, విశాలభారతి**: వర్షాల వల్ల వ్యాధులు ప్రభులే ప్రమాదం ఉన్నందున అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వెబ్ ఎక్స్ ద్వారా సంబంధిత అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో టాంటాం వేసి ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా తెలపాలన్నారు . డి ఆర్ డి ఓ కిరణ్ కుమార్, డి ఎం ఓ జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ఇంజనీర్లు వర్షాలను అంచనా వేసి ట్యాంకులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు నీటి నిల్వలు లేకుండా చూడాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఎంపీ ఓలు, పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. నర్సరీలు, సంపదవనాలు పరిశీలించాలన్నారు. ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలియజేశారు.



## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

**కోదాడ, విశాల భారతి:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఖండించి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి రఘు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో కోదాడ, సూర్యపేట పరిధిలోని ఎల్ఐసి సంస్థ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేటర్ సంస్థలకు కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ సంఘ నాయకులు అనురాధ, సామ్యూల్, బాలస్వామి, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ భాను కుమార్, యూనియన్ నాయకులు విజయ శంకర్, రామకృష్ణ, సువర్ణ రాణి, కన్నయ్య, రామయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల తీర్పును గౌరవిస్తాం

- కొత్త ప్రభుత్వానికి సహకరిస్తాం
- సేవ చేసేందుకు పదవి లేకున్నా ఇబ్బంది లేదు
- రెండు సార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్




**షాద్ నగర్ విశాలభారతి:** ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తీర్పే అంతిమమని, ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని ఎన్నికల్లో ఓడిపోయిన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలు కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలన్నాక గెలుపోటములు సహజమని,కొత్త ప్రభుత్వానికి సహకరిస్తామని,కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్య పడవద్దన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికారపక్షానికి తమ సహాయసహకారాలు వుంటాయని అన్నారు. రెండుసార్లు తనను గెలిపించి షాద్ నగర్ అభివృద్ధికి సహకరించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, నవీన్ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్, మురళీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల పట్టణం లో ఉన్న భవిత కేంద్రంలో ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాస్ అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భవిత కేంద్ర సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రత్యేక విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ద్వారా శిక్షణ ఇస్తే వీరు కూడా సాధారణ విద్యార్థులాగే రాణిస్తారని తెలిపారు. అనంతరం ఆటల పోటీల్లో పాల్గొన్నా ప్రత్యేక విద్యార్థులకు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీదేవి, ప్రత్యేక ఉపాధ్యాయులు ఆవుల గీత, ఎల్డియే వరలక్ష్మి, ఎం ఐ ఎస్ సరిత, సీఆర్పి లు జాన్, ప్రవళిక లు పాల్గొన్నారు.



## యశస్విని గెలుపు మార్పుకు మలుపు

**తొర్రూరువిశాల భారతి:** పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి గెలుపు నియోజకవర్గ మార్పుకు మలుపు అని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరావత్ సోమన్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పాలకుర్తి ఎమ్మెల్యేగా బరిలో నిలిచి భారీ మెజారిటీ తో గెలుపొందిన మామిడాల యశస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ బానోతు చిరంజీవి ఆదేశాల మేరకు మంగళవారం ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ని దుబ్బ తండాలో సంబరాలు నిర్వహించారు. ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా విమల, సోమన్నలు మాట్లాడుతూపాలకుర్తి నియోజకవర్గం ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని, తొలిసారి ఎంతో భవిష్యత్తు ఉన్న యువతికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నూతన ఎమ్మెల్యే అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. యశస్విని రెడ్డి అత్తామామలు ఝాన్సీ రెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డిలు ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. వారి సేవా పరంపరను యశస్విని కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ధరావత్ లోకేష్, అధ్యక్షులు విశ్వనాధ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ధరావత్ దేవేందర్ నాయక్, బిచ్చా నాయక్, వాసు నాయక్, దేవేందర్ నాయక్, శ్రీను నాయక్, భీమా, ధరావత్ జమున, ధరావత్ లక్ష్మి, పోనా నాయక్, మంగళపల్లి యాకయ్య, సుజాత, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా

- భారీగా అవినీతి జరిగిందని ఆరోపణ

**ఆర్మూర్, విశాల భారతి:** మంగళవారం ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి సుమారు నాలుగు సంవత్సరాల కాలంలో పర్కిట్ మామిడిపల్లి ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములలో, ఇరిగేషన్ భూములలో ఇంటి నంబర్లు మంజూరు చేస్తూ లక్షల రూపాయలు చేతులు మార్పిడి అయినాయని అన్నారు. ఖాళీ ప్లాటుకు ఒక హౌస్ నెంబర్ జోడించి ఆ హౌస్ నంబర్ కు మున్సిపల్ రికార్డులు లేకపోవడం ఆశ్చర్యకరం అని అన్నారు. మున్సిపల్ అధికారులకు ముడుపులు ముట్టిన వెంటనే అలాగే చైర్మన్ కు పెద్ద మొత్తంలో డబ్బులు అందడంతో ఈ హౌస్ నంబర్ ను అనుమతించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉదయ్ కుమార్, కౌన్సిలర్ సాయికుమార్, ఆకుల శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పోల్కం వేణు నర్సారెడ్డి, బిజెపి కార్యకర్తలు, యువ మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి

**తొర్రూరువిశాల భారతి:** బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు నరుకుటి సంతోష్ తెలిపారు. తొర్రూరు నివాసి సిరిగిరి రవి మహారాష్ట్రలోని సోలాపూర్ లో అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం భౌతిక కాయాన్ని స్వగ్రామం రేపోణికి తీసుకువచ్చారు. బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం సంస్థ ప్రతినిధులు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.సంతోష్ మాట్లాడుతూ...నిరుపేద బేడ బుడగ జంగాల కుటుంబానికి చెందిన రవికి ఆరుగురు కుమార్తెలు ఉన్నారని, జీవనోపాధి నిమిత్తం మహారాష్ట్రకు వెళ్లి కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని తెలిపారు. ఈ క్రమంలో రవికి ఫిట్స్ వచ్చి కాలంగా మృతి చెందాడని తెలిపారు.కుటుంబ పెద్ద కాలం చేయడంతో ఆడబిడ్డల పరిస్థితి దయనీయంగా మారిందని, దాతలు స్పందించి సదరు పేద కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో సంస్థ జిల్లా అధ్యక్షులు చలపతిరావు, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి సతీష్, ముఖ్య సలహాదారు రేబెల్లి సోములు, కొండలు, బాబురావు, సమ్మన్న తదితరులు ఉన్నారు.



## సింగరేణిలో అవినీతిని తరుముతాం

**సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** సింగరేణిలో నెలకొన్న అవినీతిని తరిమెందుకు యువతరంతో మీ ముందుకు వస్తున్న సిఐటియును గెలిపిస్తే ఏరియా క్వార్టర్స్, డిప్యుటేశన్ లలో అవినీతికి తావు లేకుండా చేస్తామని సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ అన్నారు. మంగళవారం కేకే 5 గనిపై వడ్లకొండ శివ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలలో కార్మికులు మార్పు కోరుకున్నట్లుగా అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సిఐటియు సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఏరియాలో గెలిచి యాజమాన్యానికి అనుకూలంగా ఉంటున్న టీబీజీకేఎస్, ప్రాతినిధ్య సంఘంగా గెలిచిన ఏఐటియుసి వలన క్వార్టర్ లేని కార్మికులకు వచ్చే ఇంటి కిరాయి ఆపిన విషయంలో పోరాటం చేసి ఇప్పిస్తున్నామని అన్నారు. అక్టింగ్ ప్రమోషన్లు, సర్ఫేస్ మజ్దూరు, గనులకు వచ్చే రోడ్ల మరమ్మతులు వంటి అనేక సమస్యలను, విషయాలను యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి చేయించడంలో సఫలం అయ్యామని తెలిపారు. సిఐటియుగా ఏరియాలో గెలిస్తే సింగరేణి కార్మికుల క్వాటర్లు కార్మికులకు నిజాయితీగా కేటాయించేలా చేస్తామని తెలిపారు. సొంతింటి కలను, అలవెన్సులపై ఐటి మాఫీ విషయాన్ని సైతం కార్మికులకు పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తూ శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల చేత స్పందించేలా చేయడంలో సిఐటియు ముందున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ సంకే.వెంకటేష్, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, ఆర్గనైజర్ లు దొండ నవీన్, ఆదర్శ్, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మావోలిస్టుల ప్రలోభాలకు ఆకర్షితులు కావద్దు

**మంచిర్యాల, విశాల భారతి:** మావోయిస్టుల ప్రలోభాలకు లొంగకుండా గ్రామల అభివృద్ధికి సహకరించాలని చెన్నూరు రూరల్ సిఐ విద్యాసాగర్ మంగళవారం కల్లంపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ పి ఎల్ జి ఏ వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా నిల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లంపల్లి గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి మోహన్ పర్యవేక్షణలోని కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి కళ్ళెంపెల్లి ఇళ్లను సోదాలు చేసి ఎలాంటి ధ్రువపత్రాలు లేని 18 బైకులు ఒక ఆటోను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. యువకులు సంఘ విద్రోహశక్తులకు సహకరించవద్దని కల్లంపల్లి వెర్రి పాయింట్ తనిఖీ ఏరియా డామినేషన్ నిర్వహించారు. మావోలిస్టుల ప్రభలకు లొంగకుండా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీల్వాయి ఎస్సై సుబ్బారావు, ఆర్ఎస్ఐ వెంకట్, స్పెషల్ పార్టీ టి ఎస్ ఎస్ పి సిబ్బంది పాల్గొన్నారు.



## రాత్రుల్లో మందుబాబుల అడ్డాగా సెట్విన్ గ్రౌండ్

- విద్యార్థులు తిరిగే ప్రాంతంలో మందు బోటిల్లు
- సెట్విన్ సెంటర్లో మందు బోటిల్లు

**మేడిపల్లి, విశాల భారతి:** అటూ మున్సిపల్ కార్పోరేషన్ ఇటూ పోలీస్ స్టేషన్... మద్యలో సెట్విన్ ..రాత్రి అయితే మందుబాబులకు సెట్విన్ సెంటర్ అడ్డాగా మారింది..సెంట్విన్ లో విద్యార్థిని విద్యార్థులు ట్రయినింగ్ కోసం వచ్చి బోజన సమయం ప్రాంగణంలో భోజనాలు చేస్తుంటారు..కాని అక్కడ ఎవ్వరో రాత్రుల్లు మందు తాగి బాటిల్లను అక్కడె వదిలి వెళ్ళడంతో పలువురుస విద్యార్దులు అసహనం వ్యక్తం చెసారు. గతంలో ఈదే తంతుపై పత్రికల్లో వార్తలు రావడంతో పోలీసులు గస్తి పెంచడంతో కోంతకాలం ఆగిన మందుబాబులు మల్లి పాత అడ్డకు అలవాటు పడుతున్నారు. పిర్యాదులు రాకపోవడంతో గస్తి తగ్గంచడతో సెట్విన్ ను మందుబాబులు మరల అడ్డాగా మరలుతుకుంటున్నారు. పోలీసులు రాత్ర సమయంలో తిరిగి గస్తి పెంచాలని ప్రజలు విద్యార్దులు కోరుతున్నారు.



## వికసిస్తున్న కమలం

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** అంచనాలకు మించి కాషాయ జెండాకు ఓటు బ్యాంక్ పెరిగిన నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న రోజుల్లో కమలం వికసించే విధంగా కృషి చేస్తామని చెన్నూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దుర్గం అశోక్ మాట్లాడుతూ బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో చెన్నూర్ నియోజక వర్గంలో గణనీయంగా ఓటు బ్యాంక్ పెరిగి బిజెపి పార్టీ ఉనికిని బలంగా చాటుకుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా అన్ని వర్గాల వారిని సమయాభావం తక్కువగా ఉండటం వలన ఎవరిని కలవలేక పోయానని అన్నారు. భారతీయ జనతా పార్టీ నుండి నుండి బరిలో నిలిచిన నా గెలుపు కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు, మాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జక్కం రమేష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరుముళ్ల పోశం, సీనియర్ నాయకులు మేకల రమేష్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు మోర్తం కుమార్, సీనియర్ నాయకులు మల్యాల రాయమల్లు, తిరుపతి, రాజేందర్, రామ్ టెంకి దుర్గరాజ్, వినోద్, సతీష్, దుర్గం వెంకటేష్, మాసం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## బారికేడ్లను ఎత్తుకెళ్లిన దొంగలు

**జీడిమెట్ల, విశాల భారతి :** ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. జీడిమెట్ల సీఐ ఎం.పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణ కోసం జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ అనంతరం వాటిని తరలించేందుకు ట్రాఫిక్ పోలీసులు వచ్చి అక్కడ చూసేసరికి బారికేడ్లు కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యారు. ట్రాఫిక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఈ బారికేడ్లను గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో తరలించినట్లు పోలీసులు గుర్తించారు. ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కళాశాల ప్రిన్సిపల్ ఆత్మహత్య.



**మేడిపల్లి, విశాల భారతి:** ఆర్థిక ఇబ్బందులతో ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ కు చెందిన చిగుళ్ల సురేష్(39),పిర్జాదిగూడ బుద్దానగర్ లో తను నివాసం ఉంటున్న గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కరోనా సమయంలో వరంగల్ నందు ఎస్వీఆర్ జూనియర్ కళాశాల పెట్టి ఆర్థిక ఇబ్బందులు రావడంతో ఆ కళాశాలను మూసి వేసి ప్రస్తుతం ఒంటరిగా ఉంటూ గత ఆరు నెలలుగా ఎస్ ఆర్ కళాశాలలో పనిచేస్తున్నాడు. ఈ రోజు ఉదయం తన బాత్ రూమ్ లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకొని చనిపోయరని, విషయం తెలుసుకొని హన్మకొండ నుంచి వచ్చిన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి సీఐ సైదులు తెలియజేశారు.



# 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నితిన్

నితిన్ , శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'. ఈ సినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు. శ్రేష్ట్ మూవీస్, రుచిర ఎంటర్టైన్మెంట్స్, ఆదిత్య ఎంటర్టైన్మెంట్ మూవీస్ బ్యానర్ల మీద ఎన్ సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మించారు. రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా వ్యవహరించారు. ఈ మూవీ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సోమవారం గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో హీరో నితిన్ మాట్లాడుతూ.. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమా నాకు చాలా స్పెషల్. ఇంత వరకు నేను ఇలాంటి కారెక్టర్ చేయలేదు. ఇలాంటి పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు వక్కంతం వంశీకి థాంక్స్. ఖ్యాతీ, రిత్విక్ పాత్రలతో ప్రేమలో పడతారు. ప్రతీ పాత్రకు ఇందులో చాలా ప్రాముఖ్యత ఉంటుంది. రాజశేఖర్ గారు చేసిన మగాడు సినిమాతో మా నాన్న డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఆ సినిమా హిట్ అయింది కాబట్టే మా నాన్న ఈ ఇండస్ట్రీలో ఉన్నారు.. ఆయన ఇండస్ట్రీలో ఉన్నారు కాబట్టే నేను హీరోగా ఉన్నాను. ఇలా మళ్లీ మీరు నా సినిమాలో ఇలా స్పెషల్ రోల్ చేసినందుకు థాంక్స్. ఆయన లేకపోతే ఈ సినిమా లేదు. హ్యారిస్ జైరాజ్ గారు మంచి పాటలు ఇచ్చారు. ఆర్ఆర్ చాలా కొత్తగా ఉంటుంది. మా డీఓపీ యువరాజ్‌తో మూడు సినిమాలు చేశాను. నన్ను ఎలా చూపించాలో ఆయనకు తెలుసు. శ్రీలీల ఎంత బిజీగా ఉన్నా కూడా మాకు అవసరమైనప్పుడు డేట్స్ ఇచ్చారు. సినిమాలో నేను ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ కానీ.. రియల్ లైఫ్‌లో శ్రీలీల ఎక్స్‌ట్రా ఆర్డినరీ వుమెన్. నాకు, నా దర్శకుడికి ఈ సినిమా చాలా ముఖ్యం. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. నిర్మాతలకు లాభాలు రావాలి. సినిమాను చూసి నా ఫ్యాన్స్, ప్రేక్షకులు అంంతా కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారు. డిసెంబర్ 8న గట్టిగా కొట్టబోతోన్నామ'ని అన్నారు. నిర్మాత నిఖితా రెడ్డి మాట్లాడుతూ.. 'డిసెంబర్ 8న సూపర్ డూపర్ హిట్ సినిమా వస్తుంది. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సూపర్ హిట్ కాబోతోంది. అందరూ థియేటర్లో చూడండి' అని అన్నారు.

# హ్యాపీ బర్త్ డే నేహా శెట్టి

అందంతో పాటు తన నటనతో ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నేహాశెట్టి. "డీజే టిల్లు" సినిమాతో టాలీవుడ్ లో సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో రాధికగా నేహా శెట్టి పర్ ఫార్మెన్స్ ఆడియెన్స్ ను ఆకట్టుకుంది. "డీజే టిల్లు" సక్సెస్ ను తన తర్వాత సినిమాలు "బెదురులంక 2012", "రూల్స్ రంజన్"తో కొనసాగించింది నేహా శెట్టి. రూల్స్ రంజన్ సినిమాలో సమ్మోహనుడా సాంగ్ ఛాట్ బస్టర్ అయ్యింది. నేహా శెట్టి డ్యాన్సింగ్ టాలెంట్ చూపించిందీ పాట. తెలుగులో చేసిన మూడు సినిమాలు వరుసగా హిట్ కావడంతో నేహా శెట్టి మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ గా ఎదిగింది. అందుకే గ్లామర్ ప్లస్ పర్ ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న హీరోయిన్ కావాలనుకునే హీరోస్, డైరెక్టర్స్ నేహా శెట్టినే ప్రిఫర్ చేస్తున్నారు. హీరో విశ్వక్ సేన్ తో కలిసి నేహా శెట్టి నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా త్వరలో రిలీజ్ కు రెడీ అవుతోంది. సితార ఎంటర్ టైన్ మెంట్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు కృష్ణ చైతన్య దర్శకత్వం వహించారు. ఆడియెన్స్ నుంచి దక్కుతున్న ఆదరణ, టాలీవుడ్ తనపై పెట్టుకున్న నమ్మకంతో క్రేజీ లైనప్ చేసుకుంటోంది నేహా శెట్టి.





# 'ఈగల్' నుంచి ఊర మాస్ సాంగ్ రిలీజ్

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం 2024లో విడుదలవుతున్న భారీ అంచనాలున్న సినిమాల్లో ఒకటి. టీజర్ విడుదలైన తర్వాత క్రేజ్ నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించారు. గ్రామీణ పండుగ వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్థులతో కూడిన రూరల్ బ్యాక్ డ్రాప్ లో ఆడు మచ్చా పాటని ఊరా మాస్ అంథమ్ గా కంపోజ్ చేశారు దావ్‌జాంద్. రవితేజ తన గెటప్, డ్రెస్సింగ్ స్టైల్ పరంగా విభిన్నంగా, మాస్ గా కనిపించారు. నల్ల చొక్కా, ధోతీ ధరించి, మెడలో రుద్రాక్ష మాలతో పూర్తిగా కొత్త అవతార్ లో ఆకట్టుకున్నారు. దావ్‌జాంద్ అన్ని మాస్ ఎలిమెంట్స్ తో, పక్కా థియేటర్ సాంగ్‌ను రూపొందించారు. ఈ ట్యూన్ లైవ్ ఇండియన్ పెర్కషన్స్, ఫ్లూట్స్, పేపర్ హార్న్స్ తో సాంగ్ ప్రోగ్రామింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. రెండిషన్ లోకల్ ఫ్లేవర్ తో అద్భుతంగా అలరించింది.

# రియల్ ఫైటర్ ని మించిన లేడీ ఫైటర్




బాలీవుడ్ లో గెస్ట్ అపిరియన్స్ రోల్స్ అంటే? ఎలా ఉంటాయో చెప్పాల్సిన పనిలేదు. గెస్ట్ అప్పిరియన్స్ అంటే ఓ రేంజ్ లో ఉంటుంది. హీరో ఇమేజ్ కి ఏమాత్రం తగ్గకుండా ఎంట్రీ ఉండేలా ప్లాన్ చేస్తారు. ఇప్పుడదే తరహాలో హీరోయిన్ల విషయంలో మేకర్స్ ఎక్కడా తగ్గడం లేదు. రియల్ హీరోల్ని మించి లేడీ భామల్ని తెరపై అద్భుతంగా చూపిస్తున్నారు. పరిచయ సన్నివేశాలే అదరగొట్టేస్తున్నారు తెరపై కనిపించేది కాసేపు అయినా ఉన్నంత సేపు మెరుపులే అన్న చందంగా ఆ పాత్రల్ని తీర్ది దిద్దుతు న్నారు. ఇటీవలే 'జవాన్' చిత్రంలో దీపికా పదుకొణే గెస్ట్ రోల్ ఎలా హైలైట్ అయిందో తెలిసిందే. ఇందులో అమ్మడిది గెస్ట్ రోల్ ని మించిన పాత్ర. మెయిన్ లీడ్ నయనతార పోషించినా...గెస్ట్ పాత్రలో దీపిక అదరగొట్టేసింది. అలాంటి నటికి యాక్షన్ పాత్రల్లో కనిపించే ఛాన్స్ వస్తే ఇంకెలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే 'పఠాన్' చిత్రంలో ఐఎస్ ఐ ఏజెంట్ పాత్రలో తనదైన మార్క్ వేసింది. యాక్షన్ సన్నివేశాల్లో దీపిక నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. యాక్షన్ చిత్రాలకు ఏమాత్రం తీసిపోని నాయికగా నిరూపిం చింది. తాజాగా 'ఫైటర్' లోనూ అదే తరహా పాత్రలో కనిపించబోతుంది. హృతిక్ రోషన్ కథానాయకుడిగా సిద్ధార్థ్ ఆనంద్ 'ఫైటర్' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హృతిక్ లుక్ కి మంచి రెస్పాన్స వచ్చింది. - సలార్ VS డుంకీ.. సలార్ దే ఫస్ట్ సిక్స్ ఫైటర్ పాత్రలో హృతిక్ ఆహార్యానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా దీపిక పదుకొణే పోస్టర్ ఒకటి రిలీజ్ చేసారు. ఇందులో దీపిక రియల్ ఫైటర్ నే మించిపోయింది. ఆ రేంజ్ లో దిపిక లుక్ హైలైట్ అవుతుంది. ఫైటర్ దుస్తుల్లో దీపిక ఆహార్యం వావ్ అనిపిస్తుంది. అమ్మడు గెటప్ కి అభిమానులు ఫిదా అవ్వడం ఖాయం. ఆందులో దీపిక మిన్ని అనే పాత్ర పోషిస్తున్నట్లు రివీల్ చేసారు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ గా మారింది.

# డంకీ డ్రాప్ 4 విడుదల



బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూక్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందుతోన్న చిత్రం 'డంకీ'. మంగళవారం ఈ సినిమా నుంచి 'డంకీ డ్రాప్ 4'గా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇది ఈ ఏడాది మీ హృదయాలను కదిలించే చిత్రంగా గుర్తుండిపోతుంది. దీనికి సంబందించిన కథాంశాన్ని తెలియజేస్తుంది డంకీ డ్రాప్ 4. షారూక్ ఖాన్‌తో పాటు తాప్సీ పన్ను, బోమన్ ఇరాని, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ ప్రధాన పాత్రల్లో నటించారు. డంకీ కోసం డైరెక్టర్ రాజ్ కుమార్ హిరాని ఆవిష్కరించిన అందమైన ప్రపంచాన్ని డంకీ డ్రాప్ 4 పరిచయం చేస్తుంది. దీన్ని గమనిస్తే.. ట్రైన్‌లో నుంచి షారూక్ తను పుట్టి పెరిగిన ప్రాంతానికి వస్తాడు. అక్కడి నుంచి వారు ఎలాంటి సాహసం చేశారనే దాన్ని కూడా అతని స్వరంలోనే మనకు తెలియజేశారు. ఇందులో హార్డి అనే పాత్రలో షారూక్ నటిస్తున్నారు. రాజ్‌కుమార్ హిరాని కథలను అద్భుతంగా తెరపై ఆవిష్కరిస్తుంటారు. షారూక్ పుట్టినరోజు సందర్భంగా డంకీ డ్రాప్ 1 వీడియోను విడుదల చేసి అభిమానులకు, ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్లింగ్ ఫీలింగ్‌ను అందించారు. డంకీ డ్రాప్ 2లో 'లుట్ పుట్ గయా..' సాంగ్ విడుదల చేశారు. ఇందులో అర్జిత్ సింగ్ గాత్రం అందరినీ ఆకట్టుకుంది. తాజాగా డంకీ డ్రాప్ 4 అంటూ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో ప్రేమ, స్నేహం సహా పలు అంశాలు ప్రేక్షకులను చక్కటి ఫీలింగ్‌ను అందిస్తున్నాయి. ఇదొక చక్కటి రైడ్‌లా ఉంటుందనే విషయాన్ని మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఐదుగు స్నేహితులు విదేశాలకు వెళ్లాలనే కోరికను ఎలా నేరవేర్చుకున్నారు. వారి గమ్యస్థానాన్ని వారు చేరుకున్నారా? అనే కథాంశంతో డంకీ సినిమా తెరకెక్కిందని ట్రైలర్ తెలియజేస్తుంది. ఇందులో షారూక్ ముసలివాడి పాత్రలోనూ కనిపిస్తున్నారు.

# 'నా సామి రంగ' నుంచి 'వరలక్ష్మి'గా ఆషికా రంగనాథ్



తన దశాబ్దాల కెరీర్‌లో ఎందరో ప్రతిభావంతులైన దర్శకులను పరిచయం చేసిన కింగ్ నాగార్జున అక్కినేని తన తాజా చిత్రం 'నా సామి రంగ'తో మరో నూతన దర్శకుడు విజయ్ బిన్నీకి అవకాశం ఇచ్చారు. ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తుండగా, ఈరోజు మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. పోస్టర్ ద్వారా 'వరలక్ష్మి'గా పరిచయమైన ఆషికా రంగనాథ్ సాంప్రదాయ దుస్తులలో ఆభరణాలతో ఆకర్షణీయంగాఉంది. ఆషికా అద్దం ముందు నిల్చుని, బీడీ తాగుతూ బయటి నుంచి తనను గమనిస్తున్న నాగార్జునను అనుకరిస్తున్నట్లు మేకర్స్ ఒక గ్లింప్స్ ని కూడా విడుదల చేశారు. ఇందులో దూరం నుండి ఒకరినొకరు మెచ్చుకుంటూ కనిపించడం చాలా డిలైట్ ఫుల్ గా వుంది. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి తన స్పెల్‌బైండింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో మెస్మరైజ్ చేశారు. నాగార్జున మ్యాసీ గా కనిపించగా, ఆషికా రంగనాథ్ హాఫ్ శారీలో అచ్చ తెలుగు అమ్మాయి లుక్ లో ఆకట్టుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా ఉన్న విజయ్ బిన్నీ ఆషికను చాలా చక్కని హావభావాలతో ప్రజెంట్ చేశారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ని త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు.

# 15న చేగువేరా బయోపిక్ "చే"



క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం "చే" లాంగ్ లైవ్ ట్యాగ్ లైన్. క్యూబా తరువాత ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందిన చేగువేరా బయోపిక్ ఇది. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్ పై బీఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ, దర్శకత్వం వహించారు. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మించిన ఈ మూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్ , పసల ఉమా మహేశ్వర్ కీలకపాత్రలు పోషించారు. రవిశంకర్ సంగీతం అందించారు. సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ సొంతం చేసుకున్న ఈ సినిమా వీరాంజనేయ పిక్చర్స్ సంస్థ ద్వారా 100 కు పైగా థియేటర్ లలో విడుదలకు సిద్ధమైంది. "చే" మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా ఈమూవీ ట్రైలర్, టీజర్‌ను చూసి చిత్రయూనిట్‌ను అభినందించారు.. సినిమా విడుదల సందర్భంగా హీరో, దర్శకుడు బిఆర్ సభావత్ నాయక్ మాట్లాడుతూ.. "పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారు ఆరాధించే "విప్లవ వీరుడు , యువత స్ఫూర్తిదాయకుడు చేగువేరా జీవిత చరిత్రను సినిమాగా తెరకెక్కించడం చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాము.. ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను ఈ చిత్రంలో తీశాము. అప్పటి పరిస్థితులకు అద్దం పట్టే విధంగా చాలా జాగ్రత్తలు తీసుకుని, ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా ను రూపోందించాం. ఈ మూవీ పోస్టర్‌ను స్వయంగా చేగువేరా కూతురు డా.అలైదా గువేరా విడుదల చేయడం గర్వంగా, సంతోషంగా ఉంది. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్ కు విశేష స్పందన వస్తుండటం చాలా ఆనందం కల్గిస్తుంది" అని అన్నారు. ప్రమోషన్‌లో భాగంగా కాలేజ్ లకు వెళ్లినప్పుడు యువతను నుంచి మంచి స్పందన వస్తుండటం చూసి సినిమాపై మరింత నమ్మకం పెరిగిందన్నారు. వీరాంజనేయ పిక్చర్స్ సంస్థ ద్వారా 100కు పైగా థియేటర్ లలో డిసెంబర్ 15 న రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు.

# ఉపేంద్ర గాడి అడ్డా'' సక్సెస్ మీట్



కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్. ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ''ఉపేంద్ర గాడి అడ్డా'' చిత్రం సక్సెస్ మీట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ... మా ఎస్.ఎస్.ఎల్.ఎస్. బ్యానర్‌పై నిర్మించిన 'ఉపేంద్రగాడి అడ్డా' చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ బ్యానర్‌పై భవిష్యత్తులో రాబోయే చిత్రాలు కూడా ఖచ్చితంగా కంటెంట్ ప్రధానంగానే ఉంటాయి. కంటెంట్ లేకుండా మేం ప్రేక్షకుల ముందుకు రాము అని ఘంటాపథంగా చెపుతున్నాను. మా బ్యానర్‌పై వచ్చే ప్రతి సినిమా మెసేజ్ ఓరియెంటెండ్‌గానే ఉంటాయి అని మాట ఇస్తున్నా. మేం నిర్మించే చిత్రాల నుంచి వచ్చే డబ్బులో కొంత భాగాన్ని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలకు వినియోగించాలనే ఆలోచనలో ఉన్నాం. త్వరలోనే సినిమాల ద్వారా వచ్చిన లాభాలను సేవా కార్యక్రమాలకు వినియోగిస్తాం. ఉపేంద్ర గాడి అడ్డాను తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేయబోతున్నాం. తుఫాన్ పోగానే చెన్నైలో భారీ ఎత్తున ప్రెస్‌మీట్ పెట్టి సినిమాను ప్రమోట్ చేస్తాం. అలాగే హిందీలో విడుదల చేయటానికి హక్కులు అడిగారు. జీఎంఆర్ గ్రూపువారు. ఇలా చాలా మంది అడుగుతున్నారు. ఈ సినిమా ప్రతి ఊరిలోనూ విడుదలై మేం ఈ సినిమాలో చూపించిన మెసేజ్ అందరికీ చేరాలని నా కోరిక. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు మరొక్కసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మేము తీసిన "కంచర్ల" సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయబోతున్నాం" అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.